**గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము**

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 26-07-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-07-26 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-07-27 | 2022-07-28 | 2022-07-29 | 2022-07-30 | 2022-07-31 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 14.0 | 12.0 | 10.0 | 8.0 | 10.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.8 | 33.0 | 33.2 | 33.4 | 33.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.4 | 23.6 | 23.8 | 24.0 | 23.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 82 | 81 | 80 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 66 | 62 | 60 | 58 | 54 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 8.0 | 8.0 | 9.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 210 | 200 | 180 | 180 | 210 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 7 | 6 | 8 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ విత్తుతున్న రైతులు తప్పనిసరిగా రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న లేక సజ్జ పంటలు విధిగా వేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

బాల్య దశలో వున్న మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించకుండా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నాట్లు వేసే రైతులు నాటిన 3-5 రోజుల లోపల ప్రిటిలాక్లోర్ అనే కలుపు మందును 500మి.లీ. ఎకరాకు చొప్పున లేక ఆక్సడియార్జిల్ 35-50 గ్రా. ఎకరాకు చొప్పున 20 కిలోల ఇసుకలో కలిపి పొలంలో నీరు పలుచగా ఉన్నప్పుడు చల్లుకోవాలి. • ప్రతి రెండు మీటర్ల ఊడ్పుకు 20 సెం.మీ. కాలి బాటలు వదలి నాటుకోవాలి. • నాట్లు వేసేటప్పుడు నారు చివర్లు త్రుంచి నాట్లు వేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుచున్న రైతులు తప్పని సరిగా టేబుకొనజోల్ 1 గ్రా/కిలో. విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ నెలలో విత్తి ప్రస్తుతం పూత దశలో వున్న పంటలో జిప్సం ఎకరాకు 200 కిలోల చొప్పున సుమారు 5 సెం. మీ. లోతులో పడేటట్లు వేసి అంతరకృషి చేయాలి |
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ముందుగా ఆశించు ఆకు మచ్చ తెగులు మరియు వేరు కుళ్ళు తెగులు ఆశించడానికి అనుకూలం. ఆకు మచ్చ తెగులు నివారణగా హెక్సాకోనజోల్ 2 మి. లీ./లీ. పంట తడిచేల పిచికారి చెయ్యాలి. ఇదే మందును 15 రోజుల పంటలో వేరు కుళ్ళు తెగులు నివారణగా వేరు భాగం తడిచేలా పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుత వాతావరణంలో ఎదిగే దశలో వున్న మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా వేప గింజల కషాయం @ 5% పిచికారి చేసుకోవాలి (లేక) ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10-15 చొ.న. అమర్చుకోవాలి. ఎరలకు ఆకర్షించబడిన లార్వాలను నాశనం చేయాలి. • గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా వుంటే నివారణగా లార్విన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేయాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోటాలో ఎండు మరియు వడలు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా. /లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. |